# మొఘల్ సామ్రాజ్యం

1. మొదటి మొగల్ చక్రవర్తి?

జ. బాబర్

2. మొగల్‌ల సొంత ప్రాంతం?

జ. మధ్య ఆసియా

3. బాబర్ భారతదేశంపై దండెత్తి రాకముందు అతను ఏ ప్రాంతానికి రాజు?

జ. కాబూల్

4. కాణ్వాయుద్ధంలో బాబార్‌తో ఓడిపోయిన రాజపుత్ర రాజు?

జ. రాణా సంగ్రమ సింహుడు(మేవాడ్ రాజు)

5. గోగ్రా యుద్ధం జరిగిన సంవత్సరం?

జ. క్రీ.శ. 1529

6. క్రీ.శ. 1540 కనోజ్ యుద్ధంలో హుమాయున్‌ను ఓడించినవాడు?

జ. షేర్‌షా (ఆఫ్ఘన్)

7. అక్బర్ సంరక్షకుడు?

జ. భైరాంఖాన్

8. అక్బర్ పట్టాభిషేకం(క్రీ.శ. 1556) ఎక్కడ జరిగింది?

జ. కలనూర్ (పంజాబ్)

9. రెండో పానిపట్టు యుద్ధం(క్రీ.శ. 1556) ఎవరెవరికి మధ్య జరిగింది?

జ. అక్బర్ – హేము

10. మొగలులను చాలా యుద్ధాల్లో ఇబ్బందిపెట్టిన రాజపుత్ర రాజ్యం?

జ. మేవాడ్

11. అక్బర్‌ను ఎదిరించిన చాంద్ బీబీ ఏ రాజ్యానికి చెందింది?

జ. అహ్మద్ నగర్

12. మహారాణ ప్రతాప్‌ను (మేవాడ్ రాజు) ఓడించిన మొఘల్ చక్రవర్తి?

జ. అక్బర్

SAKSHI

13. జహంగీర్ చంపించిన సిక్కు మత గురువు?

జ. గురు అర్జున్ సింగ్

14. జహంగీర్ భార్య?

జ. నూర్జహాన్

15. షాజహాన్ అసలుపేరు?

జ. ఖుర్రం

16. ఏ మొఘల్ చక్రవర్తి పాలనా కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు?

జ. షాజహాన్

17. మిక్కిలి విద్యావంతుడైన మొగల్ చక్రవర్తి?

జ. ఔరంగజేబు

18. ఔరంగజేబుకు ఎదురుతిరిగిన రాజపుత్రుల నాయకుడు?

జ. దుర్గాదాస్

19. సిక్కుల మతగురువైన తేజ్‌బహదూర్‌ను చంపించిన మొగల్ చక్రవర్తి?

జ. ఔరంగజేబు

20. మొగల్‌లు తమ సామ్రాజ్యాన్ని ఎలా విభజించారు?

జ. సుచాలు

21. రైత్వారీ పద్ధతిని ప్రవేశపెట్టిన మొగల్ చక్రవర్తి?

జ. అక్బర్

22. మొగలులు వసూలు చేసిన భూమి శిస్తు?

జ. పంటలో 1/3 వ వంతు

23. అక్బర్ నూతనంగా ప్రవేశపెట్టిన భూ సంస్కరణలకు తోడ్పడినవాడు?

జ. తోడర్‌మల్

24. అక్బర్ ప్రవేశపెట్టిన సైనిక సంస్కరణల్లో ముఖ్యమైంది?

జ. మున్సబ్‌దారి పద్ధతి

25. గ్రామాధికారులకు శాంతి భద్రతలు కాపాడే బాధ్యతలప్పగించిన వాడు?

జ. షేర్‌షా

26. జిజియా పన్ను, తీర్థయాత్రల పన్నులను రద్దు చేసిన మొగల్‌రాజు?

జ. అక్బర్

27. అక్బర్ ఫతేపూర్ సిక్రిలో 'ఇబాదత్‌ఖానా' అనే ప్రార్థనా మందిరాన్ని ఏ సంవత్సరంలో నిర్మించాడు?

జ. క్రీ.శ. 1575

28. క్రీ.శ. 1582లో అక్బర్ ప్రవేశపెట్టిన నూతన మతం?

జ. దిన్-ఇ-ఇలాహి

29. దిన్-ఇ-ఇలాహిలో చేరిన హిందువు?

జ. రాజా బీర్‌బల్

30. ముతావాసిబ్ అనే మతాధికారులను నియమించిన మొగల్ చక్రవర్తి?

జ. ఔరంగజేబు

31. 'సతి' దురాచారాన్ని మాన్పించడానికి ప్రయత్నం చేసిన మొగల్ చక్రవర్తి?

జ. అక్బర్

32. మొగల్‌ల కాలంలో రాగి, ఇత్తడి పరిశ్రమలకు పేరుపొందిన నగరాలు (వరసగా)?

జ. ఢిల్లీ, బెనారస్

33. గ్రాండ్ ట్రంక్ రోడ్లను నిర్మించిన రాజు?

జ. షేర్‌షా

34. గ్రాండ్ ట్రంక్ రోడ్లపై మధ్య మధ్యలో సత్రాలు నిర్మించి, వాటిని ఏ కార్యాలయాలుగా ఉపయోగించేవారు?

జ. తపాలా కార్యాలయం

35. బాబర్ స్వీయ చరిత్ర "తుజుక్-ఇ- బాబరీ" ని పారసీక భాషలోకి అనువదించింది?

జ. అక్బర్

36. రచయిత అయిన దారాషుకో ఎవరి కుమారుడు?

జ. షాజహాన్

37. కవులను, పండితులను, శాస్త్రజ్ఞులను పోషించిన వాడు?

జ. హుమాయూన్

38. మొగలుల పరిపాలన ప్రారంభమైన సంవత్సరం?

జ. క్రీ.శ. 1526

39. సుభా అనే పాలనావిభాగానికి అధికారి?

జ. సుబేదారు

40. మొగల్‌కాలంలో ఒక్కో మన్సబ్‌దారి ఆధీనంలో ఎంత సైన్యం ఉంటుంది?

జ. 10 నుంచి 10,000వరకు

41. ఖాజీ అంటే?

జ. ప్రధాన న్యాయాధికారులు

42. సంగీత విద్యాంసుడయిన తాన్‌సేన్ ఏ మొగల్ చక్రవర్తి కాలంలోని వాడు?

జ. అక్బర్

43. ఆగ్రా సమీపంలో అక్బర్ నిర్మించిన నూతనరాజధాని?

జ. ఫతేపూర్ సిక్రీ

44. తాజ్‌మహల్ ఏ నది ఒడ్డున ఉంది?

జ. యమున

45. ఎర్రకోట, జుమ్మామసీదు, మోతిమసీదులను కట్టించిన మొగల్ చక్రవర్తి?

జ. షాజహాన్

46. ఢిల్లీలోని పురానఖిలాను నిర్మించినవారు?

జ. షేర్‌షా

47. షేర్‌షా సమాధి ఎక్కడ ఉంది?

జ. ససరామ్

48. బాబార్‌ను భారతదేశానికి ఆహ్వానించిన భారతదేశ రాజు?

జ. దౌలతఖాన్ లోఢీ

49. హుమాయున్ అంటే అర్థం?

జ. అదృష్టవంతుడు

50. షేర్‌షా నియమించిన దివాన్-ఇ-బరిద్ అనే ఉద్యోగుల విధి?

జ. గూఢచర్యం

51. అక్బర్ ఆస్థానంలో దివాన్ -ఇ - బరిద్ గా పనిచేసినవాడు?
జ. తోడర్‌మల్

52. తోడర్‌మల్ ప్రవేశపెట్టిన భూమిశిస్తు విధానాన్ని ఏమని పిలుస్తారు?
జ. బందోబస్త్

53. ప్రతిసంవత్సరం పంట దిగుబడినిచ్చే భూములను ఎలా పిలుస్తారు?
జ. పోలాజ్

54. నిరక్షరాస్యుడైన మొగల్ చక్రవర్తి?
జ. అక్బర్

55. అక్బర్‌నామా, ఐన్-ఇ-అక్బరీలను రచించినవాడు?
జ. అబుల్ ఫజల్

56. అక్బర్ 'ఆమోఘుత్వ ప్రకటన' చేసిన సంవత్సరం?
జ. 1579

57. అక్బర్ ప్రవేశపెట్టిన నూతన మతం'దీన్-ఇ-ఇలాహీ' కి ప్రధానాచార్యుడు?
జ. అబుల్ ఫజల్

58. ఆంగ్లేయుల తరపున రాయబారిగా జహంగీర్ కాలంలో (1608) భారతదేశానికి వచ్చినవాడు?
జ. విలియం హాకిన్స్

59. సూరత్‌లో ఆంగ్లయుల ఫ్యాక్టరీకి అనుమతిచ్చిన మొగల్ చక్రవర్తి?
జ. జహంగీర్

60. నూర్జహాన్ మొదటి పేరు?
జ. మెహరున్నిసా

61. శాశ్వతకరువు నివారణ పథకం కింద పంటకాలువలను నిర్మించిన మొగల్ చక్రవర్తి?
జ. షాజహాన్

62. షాజహాన్ ఆస్థాన పండితుడైన సంస్కృత కవి?
జ. జగన్నాథ పండితుడు

63. మహాసముద్ర సంగమంను రాసిన మొగల్ రాకుమారుడు?
జ. దారాషికో

64. తాజ్‌మహల్ నిర్మాణ వాస్తు శిల్పి?

జ. ఉస్తాద్ అహ్మద్

65. పాద్‌షానామాను రాసినవారు?

జ. అబ్దుల్ హమీద్‌లహరి

66. శ్రీకృష్ణుని లీలలను పద్యాలుగా రాసిన ముస్లిం కవి?

జ. రస్‌ఖాన్

67. సంగీత పక్షపాతిగా ముద్రపడిన మొగల్ చక్రవర్తి?

జ. అక్బర్

68. షేర్‌షా వస్తువుల ఖరీదులో ఎంత శాతం పన్నుగా విధించాడు?

జ. 2 ½ శాతం

69. స్వయంగా మంచిగాయకుడైన మొగల్ చక్రవర్తి?

జ. బాబర్

70. మహారాష్ట్ర రాజ్య నిర్మాత?

జ. శివాజీ

71. శివాజీ రాజగురువైన సంరక్షకుడు?

జ. దాదాజీ కొండదేవ్

72. క్రీ.శ. 1665లో పురంధర్ సంధి ఎవరెవరి మధ్య జరిగింది?

జ. శివాజీ, రాజా జైసింగ్

73. శివాజీ పట్టాభిషేకం(క్రీ.శ. 1674) ఎక్కడ జరిగింది?

జ. రాయగఢ్

74. శివాజీ మంత్రపరిషత్తును ఎలా పిలుస్తారు?

జ. అష్ట ప్రధానులు

75. శివాజీ వసూలు చేసిన భూమిశిస్తు?

జ. పంటలో 2/3 వంతు

76. శివాజీ కాలంలో చౌత్, సర్దేశముఖ్ అనేవి?

జ. పన్నులు

77. శివాజీ చౌత్, సర్దేశముఖ్ అనే పన్నులను ఎవరినుంచి వసూలు చేసేవాడు?

జ. తనరాజ్యంలో లేని ప్రాంతాలనుంచి

78. శివాజీ మతగురువులు?

జ. తుకారాం, రామదాసు

79. మొగల్ సామ్రాజ్య పతనం ఏ మొగల్ చక్రవర్తి కాలంనుంచి ప్రారంభమైంది?

జ. షాజహాన్

80. మూడో పానిపట్టు యుద్ధం జరిగిన సంవత్సరం?

జ. క్రీ.శ. 1761

81. నెమలి సింహాసనాన్ని, కోహినూర్ వజ్రాన్ని ఎత్తుకెళ్లిన పర్షియారాజు?

జ. నాదిర్‌షా

82. మూడో పానిపట్టు యుద్ధంలో మొగలులుకు సహాయం చేసినవారు?

జ. మహారాష్ట్రులు

83. మూడో పానిపట్టు యుద్ధ విజేత?

జ. అహ్మద్‌షా అబ్దాలి

84. స్వతంత్ర హైదరాబాద్ రాజ్య స్థాపకుడు(క్రీ.శ. 1724)?

జ. మీర్ ఖమరుద్దీన్ చింక్‌లిచ్‌ఖాన్(నిజామ్-ఉల్-ముల్క్)

85. మొట్టమొదటి పీష్వా?

జ. బాలాజీ విశ్వనాథ్

86. మూడో పానిపట్టు యుద్ధంలో పాల్గొన్న పీష్వా?

జ. బాలాజీ బాజీరావు

87. మహారాష్ట్రుల నినాదం?

జ. హింద్-పద్-పద్‌షాహి

88. సిక్కు మత స్థాపకుడు?

జ. గురునానక్

89. సిక్కు అంటే?

జ. శిష్యుడు

90. గురునానక్ జీవిత చరిత్రను రాసినవాడు?

జ. గురు అంగద్

91. గురు అంగద్ ఆశీస్సులు తీసుకున్న మొగల్ చక్రవర్తి?

జ. హుమయూన్

92. అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయం చుట్టూ ఉన్న సరస్సును నిర్మించినవారు?

జ. గురు రామ్‌దాస్

93. అమృత్‌సర్‌లో గురు రామదాస్‌కు స్థలాన్ని దానమిచ్చిన మొగల్ చక్రవర్తి?

జ. అక్బర్

94. సిక్కు మతస్తుల పవిత్ర ప్రదేశం?

జ. స్వర్ణదేవాలయం (అమృత్‌సర్)

95. సిక్కుల పవిత్ర గ్రంథం?

జ. ఆది గ్రంథ్

96. ఆదిగ్రంథ్‌ను క్రోడీకరించినవాడు?

జ. గురు అర్జున్‌సింగ్

97. దేశరాజకీయాల్లో జోక్యం చేసుకున్న మొదటి సిక్కుమత గురువు?

జ. గురు అర్జున్‌సింగ్

98. మొగల్ యువరాజయిన దారాషుకోకు మద్దతిచ్చిన (వారసత్వ యుద్ధంలో) సిక్కు మత గురువు?

జ. గురు హరరాయ్

99. సిక్కుల చివరి గురువు?(10వ)

జ. గురు గోవింద్‌సింగ్

100. సిక్కు రాజ్యాన్ని స్థాపించిన వారు?

జ. గురు గోవింద్ సింగ్

101. అహ్మద్‌షా అబ్దాలిని ఓడించిన వారు?

జ. సిక్కులు

102. సిక్కు రాజ్యాన్ని ఎలా విభజించారు?

జ. మిజిల్స్

103. సైనికులకు జీతాలిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టిన సిక్కుపాలకుడు?

జ. రంజిత్ సింగ్

104. రంజిత్ సింగ్ బిరుదు?

జ. పంజాబ్ కేసరి

105. సిక్కుజాతి రాజ్యనిర్మాతగా పేరు గడించిన వాడు?

జ. రంజిత్ సింగ్

106. ఇండో-పర్షియన్ చిత్రలేఖనానికి పునాదులు వేసినవాడు?

జ. అక్బర్

107. మినియేచర్ చిత్రలేఖనాన్ని ఆదరించిన మొగల్ చక్రవర్తి?

జ. జహంగీర్

108. పండితులకు ఉపకార వేతనాలను మంజూరు చేయడం ద్వారా అభ్యసనను ప్రోత్సహించిన మొగల్ చక్రవర్తి?

జ. షాజహాన్

SAKSHI